
సాక్షి గుంటూరు

శనివారం । 11 । మార్చి । 2023



నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్ యార్డులో శుక్రవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.7,000, గరిష్ట ధర రూ.9,400, మోడల్ ధర రూ.8, 200 వరకు పలికింది.



పులిచింతల నీటి నిల్వ

అచ్చంపేట : పులిచింతల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 42.5720 టీఎంసీలుగా ఉంది. ఎగువ నుంచి 2,000 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా దిగువకు 2,200 క్యూసెక్కులు వదులుతున్నారు.

విద్యుత్ బకాయిలు చెల్లించాలి



గుంటూరు వెస్ట్: అన్ని గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉన్న నిధుల నుంచి తక్షణమే విద్యుత్ బకాయిలు చెల్లించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆర్.కేశవరెడ్డి శుక్రవారం విస్తరణ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాలను అనుసరించి ఈ విషయాన్ని తెలియజేశారు.

న్యూస్‌రీల్

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



గుంటూరు ఎడ్యుకేషన్ : జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. శుక్రవారం జెడ్పీ క్యాంపు కార్యాలయానికి వచ్చిన మంత్రి మేరుగ నాగార్జున జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్‌తో సమావేశమయ్యారు. జెడ్పీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు, 15వ ఆర్థిక సంఘ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన పనులకు సంబంధించిన ప్రతిపాదనలపై చర్చించారు. గతంతో పోల్చితే గ్రామాల్లో సిమెంట్ రహదారులు, కాలువల నిర్మాణాన్ని వేగంగా చేపడుతున్నామని మంత్రి నాగార్జున దృష్టికి తెచ్చారు. మండలాల వారీగా అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేలతో పాటు జెడ్పీటీసీలు కోరిన విధంగా ముఖ్యమైన పనులకు నిధులు మంజూరు చేస్తున్నామని హెనీ క్రిస్టినా చెప్పారు.


14న భవిష్యనిధి పెన్షన్ అదాలత్

గుంటూరు ఎడ్యుకేషన్: కృష్ణనగర్‌లోని ఉద్యోగుల భవిష్యనిధి (ఈపీఎఫ్‌వో) కార్యాలయంలో ఈ నెల 14వ తేదీ పెన్షన్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ ఎస్.శ్రీకాంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల పరిధిలోని భవిష్యనిధి పెన్షనర్లు వారి ఫిర్యాదులు, దర్యాప్తులను నేరుగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే పెన్షన్ అదాలత్‌లో సమర్పించాలని సూచించారు. వ్యక్తిగతంగా హాజరుకాలేని పక్షంలో ఆన్‌లైన్, ఈ–మెయిల్, వాట్సాప్ ద్వారా పంపవచ్చని పేర్కొన్నారు. ఆర్‌వో.గుంటూరు(ఎట్‌దరేట్) ఈపీఎఫ్ఇండియా.జీవోవీ.ఇన్, వాట్సాప్ నంబరు 94946 57469, ల్యాండ్‌లైన్ నంబరు 0863–2344106, 2232921 నంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. వెబ్ఎక్స్ ఐడీ 26441611385. పాస్వర్డ్ ఈపీఎఫ్‌వోఎట్‌దరేట్123 ద్వారా కనెక్ట్ కావచ్చన్నారు.

ప్రైవేట్ ఉపాధ్యాయుడిపై హత్యాయత్నం

తెనాలిరూరల్: ప్రైవేట్ ఉపాధ్యాయుడిపై హత్యాయత్నం ఘటన తెనాలిలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధితుడి బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని నాజరుపేటలో నివసిస్తున్న 26 ఏళ్ల మల్లాపురం గణేష్‌బాబు ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. సుమారు 10 నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. శుక్రవారం రాత్రి వీరి ఇంటికి నలుగురు వ్యక్తులు వచ్చి గణేష్‌బాబును పిలుచుకెళ్లారు. కొద్దిసేపటికి గొంతుపై తీవ్ర గాయంతో గణేష్‌బాబు ఒక్కడే నెహ్రూరోడ్డులోని వైద్యశాలకు వచ్చి చేరాడు. సమాచారం అందుకున్న వన్‌టౌన్, టూటౌన్ సీఐలు కె.చంద్రశేఖర్, ఎస్.వెంకట్రావు వైద్యశాలకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. నిందితులు గణేష్‌బాబును ఎక్కడికి తీసుకెళ్లారు. ఎక్కడ దారుణానికి పాల్పడ్డారన్న అంశాలను పరిశీలిస్తున్నారు. ప్రేమ వివాహం చేసుకున్న కారణంగా పాత కక్షల నేపథ్యంలో నందులపేట భాస్కరావు దిబ్బకు చెందిన మిత్రుడి పనే అయి ఉంటుందని భావిస్తున్నారు. గణేష్‌బాబు పరిస్థితి విషమంగా ఉండటంతో తాడేపల్లిలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. తమకు ఫిర్యాదు అందగానే కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

యార్డులో 98,213 బస్తాల మిర్చి విక్రయం



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు శుక్రవారం 91,483 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 98,213 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ.23,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగి, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ.26,000 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.6,000 నుంచి రూ.13,500 వరకు ధర దక్కింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 78,010 బస్తాలు మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

మత్తోన్మాదం

- విరివిగా మత్తు బిళ్లల వినియోగం
- అరాచక శక్తుల చేతిలోకి అధిక మత్తు కలిగించే మందులు
- ప్రిస్క్రిప్షన్ లేకుండానే అధిక ధరలకు అమ్ముతున్న మెడికల్ మాఫియా
- అత్యవసర పరిస్థితుల్లో వాడే 20ఎంజీ టాబ్లెట్లు విచ్చలవిడిగా మార్కెట్లో..
- ఇటీవల తీవ్రమైన నేరాలు చేసిన వారివద్ద ఈ మందులు లభ్యం
- డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సాయంతో దాడులకు పోలీసుల వ్యూహం

మెడికల్ మాఫియా చేతుల్లో మందులు



సాక్షి ప్రతినిధి, గుంటూరు: కొన్ని రకాల వ్యాధులు, రుగ్మతలను నయం చేసేందుకు వినియోగించే ఔషధాలు కొందరు స్వార్థపరుల చేతుల్లో పడి అసాంఘిక కార్యకలాపాలకు పరోక్షంగా దోహదపడుతున్నాయి. ముఖ్యంగా మత్తును కలిగించే మందులు, సిరప్‌లు డాక్టర్ల ప్రిస్క్రిప్షన్‌తో పనిలేకుండా ఎక్కువ ధరకు అమ్ముకుంటున్న మెడికల్ మాఫియా తీరుతో శాంతిభద్రతల సమస్యలు కూడా ఎదురవుతున్నాయి. ఈ మత్తుకు బానిసలు అయిన వారు డబ్బుల కోసం ఇతరులపై దాడులు, హత్యలకు తెగబడుతున్న సంఘటనలు వెలుగుచూస్తున్నాయి. కొంత మంది ఔషధ విక్రేతలు విలువలకు తిలోదకాలు ఇచ్చి సంపాదనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. అక్రమార్జనకు అలవాటు పడి వైద్యుల అనుమతి లేకుండా ఔషధాలను ఇష్టానుసారంగా విక్రయిస్తున్నారు. ఇటీవల గుంటూరులో జరిగిన మేజర్ క్రైం కేసులో నిందితుల వద్ద నుంచి అత్యవసర పరిస్థితుల్లో వాడే 20 ఎంజీ మత్తు ట్యాబ్లెట్లు రెండు షీట్లు దొరికినట్లు సమాచారం. నిద్ర పట్టడం కోసం కేవలం 0.5 ఎంజీ, లేకపోతే 1 ఎంజీ ట్యాబ్లెట్లను డాక్టర్లు రాస్తారు. అయితే ఇవి ఇవ్వాలన్నా డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల షాపుల్లో ఇవ్వకూడదు. అటువంటిది అత్యవసర పరిస్థితుల్లో వాడే 10 ఎంజీ, 20 ఎంజీ మందులు అసాంఘిక శక్తుల చేతుల్లోకి వస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. వీటితో పాటు దగ్గు సిరప్‌లు, శానిటైజర్లు కూడా పెద్ద ఎత్తున మత్తు కోసం వినియోగిస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు.

వ్యాధుల బారిన కొందరు యువత..



ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఓ ప్రాంతానికి చెందిన 20 మంది యువకులు ఐదు నెలల వ్యవధిలో ఫిట్స్ వ్యాధి బారిన పడ్డారు. గుంటూరు శ్రీనివాస్ న్యూరో కేర్ సెంటర్ అధినేత, ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ ఘంటా శ్రీనివాస్ సదరు యువకులను పరీక్షించి వీరంతా ఓ మందు బిళ్ల వాడటం వల్ల వ్యాధి బారిన పడుతున్నట్లు నిర్ధారించారు. స్పాస్మోప్రాక్సివన్ మందు బిళ్లను ఒక్కొక్కరూ రోజుకు 24 బిళ్లలు చొప్పున తీసుకుంటున్నట్లు బయటపడింది. బిళ్ల మింగగానే వారికి కిక్ వస్తోందని, బాగా నిద్ర పడుతోందని, అందువల్లే అందరూ వాటిని వినియోగిస్తున్న విషయం వైద్యుల పరిశీలనలో తెలిసింది. మందుల షాపుల వారు వైద్యులు సిఫార్సు చేయకుండా మందులు ఇవ్వడం వల్ల వాటిని విచ్చలవిడిగా వినియోగించి రోగాల బారిన పడతారని వైద్యులు చెబుతున్నారు.

చర్యలు చేపడతాం



యువత వైద్యుల ప్రిస్క్రిప్షన్‌తో సంబంధం లేకుండా మెడికల్ షాపుల నుంచి మత్తును కలిగించే ట్యాబ్లెట్లు, సిరప్‌లు కొంటున్నట్లు పలు సందర్భాల్లో మా దృష్టికి వచ్చింది. మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించేందుకు ఔషధ నియంత్రణ మండలి అధికారులతో కలిసి దాడులు నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు కూడా లేఖ రాయనున్నాం.

– ఆరిఫ్ హఫీజ్, జిల్లా ఎస్పీ

కేసులు నమోదు చేస్తున్నాం



నిబంధనలకు వ్యతిరేకంగా మందులు విక్రయిస్తున్న వారిపై దాడులు నిర్వహిస్తున్నాం. గత నెల రెండో తేదీ 18 షాపులపై దాడులు చేశాం. ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎనిమిది షాపుల్లో విక్రయాలు జరుపుతున్నట్లు నిర్ధారణ అవడంతో చర్యలు తీసుకున్నాం. స్పాట్‌లో డ్రగ్ లైసెన్సులు రద్దు చేసి వారి షాపులు మూసివేశాం. ఔషధాలు విక్రయించేవారు మత్తు కలిగించే మాత్రలను వైద్యుల చీటి లేకుండా అమ్మకూడదు. ఎవరైనా వ్యాపారులు డబ్బులకు ఆశపడి మందులు చీటి లేకుండా అమ్మితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

– దోనవల్లి లక్ష్మణ్, అసిస్టెంట్ డైరెక్టర్, ఔషధ నియంత్రణ, పరిపాలన శాఖ

లక్ష్యానికి మించి బిందు సేద్యం పరికరాలు

- జిల్లాలో లక్ష్యం 500 హెక్టార్లు
- 530.53 హెక్టార్లకు డ్రిప్, స్ప్రింక్లర్లు అందజేత
- ఏపీఎంఐపీ జిల్లా అధికారి వజ్రశ్రీ వెల్లడి



కొరిటెపాడు(గుంటూరు): ప్రస్తుత 2022–23 ఆర్థిక సంవత్సరానికి గుంటూరు జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 500 హెక్టార్లకు రాయితీపై బిందు, తుంపర (డ్రిప్, స్ప్రింక్లర్లు) సేద్యం పరికరాల ఏర్పాటు చేయాల్సిఉండగా లక్ష్యానికి మించి చేసినట్లు ఏపీఎంఐపీ జిల్లా అధికారి ఎల్.వజ్రశ్రీ వెల్లడించారు. శుక్రవారం ఆమె 'సాక్షి'తో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి సూచనల మేరకు సకాలంలో రైతులకు ఉపయోగపడేలా యూనిట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గుంటూరు జిల్లాకు డ్రిప్, స్ప్రింక్లర్ల లక్ష్యం 500 హెక్టార్లు కాగా లక్ష్యానికి మించి 530.53 హెక్టార్ల (106 శాతం)కు పరికరాలు అందజేయడం జరిగిందని తెలిపారు. 362 మంది సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం రాయితీతో 250 హెక్టార్లకు డ్రిప్ యూనిట్లు, 400 మంది రైతులకు 280.53 హెక్టార్లకు స్ప్రింక్లర్లు అందించినట్లు చెప్పారు. రైతులు రిజిస్ట్రేషన్‌లు చేసుకొని, రైతు వాటా సొమ్ము చెల్లించిన వారికి యూనిట్లు మంజూరు చేసినట్లు వివరించారు. డ్రిప్, స్ప్రింక్లర్లు ఏర్పరచుకున్న పొలాల్లో దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. టార్గెట్‌లతో సంబంధం లేకుండా డ్రిప్, స్ప్రింక్లర్లు కోసం వచ్చే ప్రతి రైతుకు బ్రాండెడ్ పరికరాలు అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. డ్రిప్, స్ప్రింక్లర్ల వల్ల ఉపయోగంపై క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని కొల్లిపర, మంగళగిరి, తాడేపల్లి, వట్టిచెరుకూరు, ఫిరంగిపురం, కాకుమాను, ప్రత్తిపాడు, పెదనందిపాడు, తుళ్లూరు, మేడికొండూరు తదితర మండలాల రైతులు డ్రిప్, స్ప్రింక్లర్లు అమర్చుకునేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. డ్రిప్, స్ప్రింక్లర్లు పట్ల ఆసక్తి గల రైతులు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రం, ఏపీఎంఐపీ అధికారులు, సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

మిర్చి యార్డు చైర్మన్‌గా సుధాకరరెడ్డి

యార్డ్ ఉన్నత శ్రేణి కార్యదర్శి నుంచి బాధ్యతల స్వీకారం



మిర్చి యార్డు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మద్దిరెడ్డి సుధాకరరెడ్డి

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్‌గా మద్దిరెడ్డి సుధాకరరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు యార్డు చైర్మన్‌గా పనిచేసిన చంద్రగిరి ఏసురత్నంకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శాసన మండలి సభ్యులుగా అవకాశం కల్పించడంతో గురువారం చైర్మన్ పదవికి ఏసురత్నం రాజీనామా చేశారు. దీంతో ఇప్పటి వరకు యార్డు వైస్ చైర్మన్‌గా ఉన్న సుధాకరరెడ్డికి చైర్మన్‌గా అవకాశం కల్పిస్తూ మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి జీవో జారీ చేశారు. దీంతో శుక్రవారం యార్డు చైర్మన్‌గా సుధాకరరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. నూతన పాలకవర్గం ఏర్పడే వరకు సుధాకరరెడ్డి మిర్చి యార్డు చైర్మన్‌గా కొనసాగనున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ సుధాకరరెడ్డి మాట్లాడుతూ పాలకవర్గం, అధికారుల సమన్వయంతో గుంటూరు మార్కెట్ యార్డును అభివృద్ధి పథంలోకి తీసుకువస్తామన్నారు. సుధాకరరెడ్డికి యార్డు అధికారులు, పలు అసోసియేషన్‌ల నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో యార్డు కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి, దిగుమతి అసోసియేషన్ అధ్యక్షుడు లేళ్ల పెదఅప్పిరెడ్డి, మాజీ అధ్యక్షుడు కుర్రి సాంబిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాజీ డైరెక్టర్ కృష్ణారెడ్డి, ఎగుమతి అసోసియేషన్ నాయకుడు జుగిరాజ్ భండారీ, వేమెన్స్ అసోసియేషన్ నాయకుడు బాబు తదితరులు ఉన్నారు.

'శఠగోపం'పై నివేదికకు ఆదేశం

- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు

సాక్షి ఎఫెక్ట్



దేవాలయ ఉద్యోగి వాసు (ఫైల్)

మంగళగిరి: నగరంలోని లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో పనిచేసిన ఉద్యోగి స్వామివారి ఆదాయాన్ని పక్కదారి పట్టించి సొంతానికి వాడుకున్న వైనంపై దేవుడికి శఠగోపం శీర్షికతో శుక్రవారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనం నగరంలో సంచలనం సృష్టించింది. లెక్కలు తేల్చగా రూ.23.93 లక్షలు స్వామివారి ఆదాయాన్ని వాసు అనే ఉద్యోగి తప్పుడు లెక్కలు చూపి సొంతానికి వాడుకున్నట్లు తేలింది. శుక్రవారం ఉదయం సాక్షి దినపత్రికలో కథనాన్ని చూసిన దేవదాయ శాఖ ఉన్నతాధికారులు వెంటనే నివేదిక పంపాలని ఆలయ ఈఓ రామకోటిరెడ్డిని ఆదేశించారు. గతంలో పనిచేసిన ఈఓ పానకాలరావు హయాంలో వాసు మోసానికి పాల్పడగా పానకాలరావు సైతం ఆలయానికి చేరుకుని వివరాలు తీసుకుని వాసు నివాసానికి వెళ్లగా, అప్పటికే వాసు ఇంటికి తాళం వేసి కుటుంబంతో సహా వెళ్లిపోవడం గమనార్హం. భక్తులు స్వామి వారికి సమర్పించిన ఆదాయాన్ని ఉద్యోగులు తమ ఇష్టానుసారం పక్కదారి పట్టించి నిధులు గోల్‌మాల్ చేయడంపై పలువురు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకుని స్వామి వారి సొమ్మును తిరిగి రాబట్టడంతో పాటు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈఓ రామకోటిరెడ్డి మాట్లాడుతూ వాసు అనే ఉద్యోగి తప్పుడు లెక్కలతో రూ.23.93 లక్షలు స్వామి వారి ఆదాయాన్ని పక్కదారి పట్టించి వాడుకున్నట్లు తేలిందన్నారు. తిరిగి రూ.4 లక్షలు చెల్లించగా మరో రూ.19.93 లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపడం జరిగిందని తెలిపారు. వారి ఆదేశాల మేరకు చట్ట ప్రకారం కేసు పెట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరం చేయాలి

ఎఫ్‌పీడీ పరికరంతో విధులకు హాజరవ్వాలి



మాట్లాడుతున్న ఏఎస్పీ సుప్రజ

నగరంపాలెం(గుంటూరు): జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి సమయంలో గస్తీ ముమ్మరం చేయాలని జిల్లా ఏఎస్పీ (పరిపాలన) సుప్రజ ఆదేశించారు. డీపీఓలోని స్పందన హాలులో ఫింగర్ ప్రింట్ డివైస్ (ఎఫ్‌టీటీ)పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాత్రి సమయంలో విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది వద్ద తప్పనిసరిగా ఎఫ్‌పీడీ పరికరం ఉండాలని సూచించారు. ఈ పరికరం ద్వారా నేరస్తుల కదలికలపై నిఘా ఉంచవచ్చని పేర్కొన్నారు. అనుమానిత వ్యక్తుల వివరాలు తెలుసుకునేందుకు దోహదపడుతుందన్నారు. సీసీఎస్ సీఐ ప్రేమయ్య, పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సమన్వయంతో మెరుగైన సేవలు

కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి, వేదికపై ఎమ్మెల్యే ముస్తఫా తదితరులు

గుంటూరు మెడికల్: ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని విభాగాల వైద్యులు, పర్యవేక్షణ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలోని శుశ్రుత హాలులో ఆసుపత్రి అభివృద్ధి సంఘం (హెచ్‌డీఎస్) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. జీజీహెచ్‌లో నిష్ణాతులైన వైద్యులు ఉన్నారని, చిన్న చిన్న సమస్యలను సమన్వయంతో పరిష్కరించుకుంటే ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలతో పాటు, మౌలిక సౌకర్యాలను కల్పించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఇన్‌పేషంట్‌గా చికిత్సగా వచ్చే రోగులను డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ నమోదు చేయించాలని, దీనివల్ల వారు డిశ్చార్జ్ అయిన తరువాత ఆరోగ్య ఆసరా కింద నగదు అందించటంతో పాటు, ఆసుపత్రి అభివృద్ధికి నిధులు సమకూరే అవకాశం ఉందని చెప్పారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వెల్లడించారు.

పలు పనులకు ఆమోదం..

సమావేశంలో అజెండా రూపంలో తెలియజేసిన పలు పనులకు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆమోదం తెలిపారు. సర్వీస్ బ్లాక్‌కు సంబంధించి పెండింగ్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించేందుకు మార్చి 30 నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆదాయం, ఖర్చులకు సంబంధించి వివరాలు సక్రమంగా లేవని, హెచ్‌డీఎస్ ఉద్యోగులపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లో మంగళవారం జరిగే వైద్యారోగ్యశాఖ సమీక్ష 9సమావేశానికి పూర్తి స్థాయిలో వివరాలు సిద్ధం చేసుకొని హెచ్‌డీఎస్ సెక్షన్ ఉద్యోగులతో కలసి హాజరు కావాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతిని కలెక్టర్ ఆదేశించారు. జీజీహెచ్ హెచ్‌డీఎస్ కో–చైర్మన్, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యుడు మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు, వైద్యులకు అవసరమయ్యే మౌలిక సౌకర్యాలపై ఎప్పటికప్పుడు హెచ్‌డీఎస్ సభ్యులకు తెలియజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆసుపత్రి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని విధాల సహకారం అందిస్తున్నారన్నారు.

డాక్టర్ కళ్యాణి రమకు సన్మానం

జీజీహెచ్ సీటీఎస్ వైద్య విభాగంలో ఇటీవల విజయవంతంగా బైపాస్ సర్జరీ చేసిన సీటీఎస్ విభాగాధిపతి డాక్టర్ దాసరి కళ్యాణి రమను, సర్జరీలో పాల్గొన్న వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అభినందించారు. సమావేశంలో హెచ్‌డీఎస్ సభ్యులు గోళ్లమూడి రాజసుందరబాబు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి, గుంటూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చాగంటి పద్మావతి, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ శ్రీధర్, గుంటూరు నగరపాలక సంస్థ ఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, పలు వైద్య విభాగాధిపతులు, ప్రొఫెసర్లు, వైద్యులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి వైఎస్ జగన్

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



సభలో మాట్లాడుతున్న రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, వేదికపై ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ డొక్కా,ఎమ్మెల్సీ అభ్యర్థి మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యే గోపిరెడ్డి తదితరులు

చాగంటివారిపాలెం(ముప్పాళ్ల): కులం, మతం, ప్రాంతం చూడకుండా అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. మండలంలోని గోళ్లపాడు, చాగంటివారిపాలెం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. చాగంటివారిపాలెంలో జరిగిన బహిరంగ సభలో అంబటి రాంబాబు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన సామాజికవేత్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని చెప్పారు. 175 సీట్లకు 175 చోట్ల పోటీ చేసి మీ అందరి ఆశీస్సులతో రాజ్యాధికారం చేపట్టడం ఖాయమని చెప్పారు. వైఎస్సార్ సీపీకి బీసీ వర్గాలు అండగా ఉండబోతున్నాయన్నారు. చంద్రబాబు పల్లకీ మోయకుండా పవన్‌కళ్యాణ్ ఇకనైనా ఒంటరిగా పోటీ చేయాలన్నారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ మూడు వేల కోట్లతో రహదారుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నరసరావుపేట శాసన సభ్యుడు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహాత్మాగాంధీ కలలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ 14 సంవత్సరాల తర్వాత కూడా వైఎస్ రాజశేఖరరెడ్డిని తలుచుకుంటున్నామంటే ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన సేవలే కారణమన్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ చంద్రబాబునాయుడును నమ్మి మోసపోయిన వ్యక్తుల్లో నేను ఒకడ్ని అని చెప్పారు. మూడు సార్లు ఎన్నికల్లో పోటీ చేయాలని చెప్పి మోసం చేశాడని, కేవలం బీసీలను ఓటు బ్యాంకుగా చూశారే తప్ప ఏనాడు రాజ్యాధికారం అవకాశం కల్పించిన పాపాన పోలేదన్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడు నిమిషాల్లోనే ఇచ్చిన మాట ప్రకారం తనకు అత్యున్నత పదవులు కల్పించిన గొప్ప వ్యక్తి అని చెప్పారు. విశ్వాసానికి మారుపేరు వైఎస్ కుటుంబమన్నారు. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు మెరుగైన విద్య అందిస్తూ అందరి సంక్షేమమే ధ్యేయంగా పాలన చేస్తున్న సీఎం జగన్ అని కొనియాడారు. ముందుగా గోళ్లపాడులో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్, తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, చాగంటివారిపాలెంలోని గ్రామ సచివాలయాన్ని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా, ఎమ్మెల్సీ అభ్యర్థులు మర్రి రాజశేఖర్, చంద్రగిరి ఏసురత్నం, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపికైన చంద్రగిరి ఏసురత్నం, మర్రి రాజశేఖర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మారూరి పద్మ, జెడ్పీటీసీ శిరిగిరి చంద్రకళ, సర్పంచ్‌లు గోపు అప్పమ్మ, పీలా గాయత్రి, చయికం వెంకటప్పారెడ్డి, ఎం.సతీష్, వైఎస్సార్ సీపీ నాయకులు నిమ్మకాయల రాజనారాయణ, తాడిశెట్టి మురళి, మార్కెట్ యార్డు చైర్మన్ పెండెం బాబురావు, ఎంజేఎం రామలింగారెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, శిరిగిరి గోపాలరావు, అన్నపురెడ్డి సాయిరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కళ్లం శివరామిరెడ్డి, పీలా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఊరి చివర ఓ తల్లి కన్నీరు

- పొలాల్లో అనాథను చేసిన ఆత్మీయులు
- ఇంటికి తీసుకెళ్లాలంటూ ఎనిమిదిపదుల వయస్సులో వేదన
- పొలాల మధ్య వదిలేసి వెళ్లిన వైనం
- వారం రోజులుగా ఎండకు ఎండుతూ, చలికి వణుకుతూ..



వెనిగండ్ల శివారు పొలాల వద్ద వృద్ధురాలు

పెదకాకాని: ఊరి బయట పొలాల్లో బిక్కుబిక్కుమంటూ ఓ మాతృమూర్తి కన్నీరుపెడుతోంది. వృద్ధాప్యంలో ఆపన్నహస్తం కోసం చేతులు చాస్తోంది. సభ్య సమాజం తలదించుకునేలా కుటుంబ సభ్యులే ఆ వృద్ధురాలిని పొలాల్లో వదిలి వెళ్లిపోయారు. పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామ శివార్లలోని జొన్నలగడ్డ రోడ్డులో ఉన్న పొలాల్లో సుమారు 80 ఏళ్ల వయస్సుగల వృద్ధురాలిని కుటుంబ సభ్యులు తీసుకువచ్చి వదిలివెళ్లిపోయారు. వయస్సు రీత్యా మాట స్పష్టంగా పలకలేకపోతోంది. కనిపించిన వారినందరినీ మా ఇంటికి తీసుకెళ్లండి అంటూ ప్రాధేయపడుతోంది. వారం రోజులుగా పొలాల్లో ఎండకు ఎండుతూ, చలికి వణుకుతూ బిక్కుబిక్కుమంటూ జీవిస్తోంది. ఆ వృద్ధురాలి పరిస్థితి చూడలేక పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు ఆమెకు భోజనం పెడుతున్నారు.

రెడ్ క్రాస్ సేవలను విస్తరించాలి

జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి



రక్తదాతలతో మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

పాత గుంటూరు: గుంటూరు జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను విస్తృతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. రెడ్ క్రాస్ స్థాపించి 87 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం నగరంపాలెంలోని రెడ్ క్రాస్ భవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. తొలుత ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డునాంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్త దానం చేస్తున్న కాలేజీ విద్యార్థులతో మాట్లాడి వారిని అభినందించారు. ఒకేసారి ముగ్గురు రక్తదానం చేసేలా ఏర్పాటు కలిగిన మొబైల్ బ్లడ్ డొనేషన్ వ్యాన్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. న్యాయవాది జి. సాయికృష్ణ మారుతి శ్రీనివాస్ ఏకో వ్యాన్‌ను బహూకరించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ రవి వడ్లమాని, వైస్ చైర్మన్ పి. రామచంద్రరాజు, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ, మాజీ ఆదాయపు పన్ను శాఖ కమిషనర్ వినయ్ కుమార్, జూపూడి రంగరాజు, తెనాలి రెడ్ క్రాస్ శాఖ ప్రతినిధి ఎం.భానుమతి, వైద్యులు డాక్టర్ కె.పద్మజ, డాక్టర్ పావని ప్రియాంక పాల్గొన్నారు.

నైపుణ్యం లేకుంటే ఉపాధి కష్టం

గుంటూరు వెస్ట్: విద్యతోపాటు స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్ చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. డిగ్రీ విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహించిన ఇంటర్న్‌షిప్ కార్యక్రమం ముగింపు పురస్కరించుకుని శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో సర్టిఫికెట్ల బహూకరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆంధ్రా యూనివర్సిటీ, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయాల్లో నిర్వహించిన జాబ్ మేళాలో స్కిల్స్ లేకపోవడంతో చాలా మందికి ఉద్యోగాలు రాలేదన్నారు. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి డిగ్రీ మూడో సంవత్సరం తొలి సెమిస్టర్ విద్యార్థులకు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఇంటర్న్‌షిప్ నిర్వహించారన్నారు. జిల్లాలో మొత్తం 12 శాఖల్లో 197 మంది విద్యార్థులు తొలి విడత ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకున్నారని తెలిపారు. జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బహుముఖ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. చదువుకునే సమయంలోనే ఆంగ్లం, కంప్యూటర్స్‌లో కనీస పరిజ్ఞానం సంపాదించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ మోహన్‌రావు, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, సోషల్ వెల్ఫేర్ డీడీ మధుసూదనరావు పాల్గొన్నారు.

వేసవి కోసం పటిష్ట ఏర్పాట్లు

గుంటూరు వెస్ట్: వేసవిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి నిర్వహించిన వీడియో సమావేశానికి స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రజలు వీలైనంత వరకు బయట తిరగకుండా అవగాహన కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ కూలీల పని వేళల్లో మార్పుల చేయడంతో పాటు వారికి పనిచేసే చోట తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేస్తామన్నారు. పిల్లల పాఠశాల టైమింగ్స్ కూడా మార్పు చేయడంతో పాటు చదువుకునే ప్రదేశంలో తాగు నీరు, ఫ్యాన్లు ఉండే విధంగా అధికారులను అప్రమత్తం చేస్తామని వివరించారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్



అనుబంధ విభాగాల అధ్యక్షుల సమావేశంలో మాట్లాడుతున్న డొక్కా మాణిక్యవరప్రసాద్

పట్నంబజారు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అనుబంధ విభాగాలపై ఉందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ కోరారు. కృష్ణనగర్‌లోని ఆయన కార్యాలయంలో శుక్రవారం వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డొక్కా మాట్లాడుతూ అనుబంధ విభాగాల నేతలు కీలక పాత్ర పోషించటం ద్వారానే పార్టీ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంటుందని చెప్పారు. ఇటీవల నూతనంగా పదవులు వచ్చిన ప్రతి ఒక్కరూ పార్టీ చేపట్టిన పనిని జయప్రదం చేసే దిశగా పాటుపడాలని సూచించారు. ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని కోరారు. విభాగాల జిల్లా అధ్యక్షులతో పాటు, కమిటీ సభ్యులు అన్ని కార్యక్రమాల్లోనూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని చెప్పారు. ఏప్రిల్ 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జిల్లా అనుబంధ విభాగాల సమావేశాలు నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. 5వ తేదీ నుంచి నిత్యం ఒక అనుబంధ విభాగంతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఆయా కమిటీలకు సంబంధించిన నేతలు సమావేశం విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు డాక్టర్ వై.షేక్, ఆవుల సుందర్‌రెడ్డి, సీడీ భగవాన్, పెరికల కృష్ణమోహన్, నూర్‌బాషా, మేడా వెంకటేశ్వరరావు, మల్లేశ్వరరావు, పరమేశ్వరరావు, దానబోయిన వెంకటేశ్వరరావు, ఓం ప్రకాష్, మురళీ, సీహెచ్ వినోద్ పాల్గొన్నారు.

భద్రతా ప్రమాణాలలో రాజీ ఉండదు



భద్రతా చర్యలపై అవగాహన కల్పిస్తూ చేపట్టిన భారీ ర్యాలీలో సిబ్బంది



మల్లీశ్వరిని సత్కరించి జ్ఞాపికను అందజేస్తున్న బజరంగ్ ఫౌండేషన్ సీఈఓ అంబటి మురళీకృష్ణ

బజరంగ్ ఫౌండేషన్ సీఈఓ అంబటి మురళీకృష్ణ

కొరిటెపాడు(గుంటూరు): భద్రత అంటే రెట్టించిన బాధ్యత అని అర్థం చేసుకున్న బజరంగ్ నిర్మాణ సంస్థ భద్రతా ప్రమాణాల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తోందని సంస్థ సీఈఓ అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. జాతీయ భద్రత వారోత్సవాల ముగింపు సందర్భంగా 'కార్మిక మానవ హారం' శుక్రవారం బజరంగ్ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. స్థానిక పట్టాభిపురం నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు భద్రతా చర్యలపై అవగాహన కల్పిస్తూ చేపట్టిన భారీ ర్యాలీలో సిబ్బంది రహదారి భద్రతా నియమాలు, వాహన చోదకులు పాటించాల్సిన జాగ్రత్తలను ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలతో గళమెత్తారు. 600 మందికి పైగా కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బజరంగ్ ఫౌండేషన్ సీఈఓ అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ బజరంగ్ అర్బన్ ఇన్ఫ్రా సంస్థ 'అనుక్షణం అప్రమత్తత ద్వారా హానిలేని కార్యాచరణ' అనే నినాదాన్ని అమలు చేస్తూ ముందుకు వెళుతుందని తెలిపారు. పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతూ రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రంలోకి వచ్చేందుకు శ్రమించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'పారిశ్రామిక విప్లవాద్యుడు' అని అభివర్ణించారు. అనంతరం గుంటూరు ఎంవీఐ మల్లీశ్వరి, ట్రాఫిక్ సీఐ జోజి, సిబ్బందిని బజరంగ్ ఫౌండేషన్ సీఈఓ మురళీకృష్ణ ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో బజరంగ్ డైరెక్టర్లు ఎస్.శ్రీనివాసరావు, జి.సుబ్బారావు, ఎస్.సమీర్ నందన్, ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగ్గురు బైక్ దొంగల అరెస్ట్

తెనాలి రూరల్: తెనాలి, పరిసర ప్రాంతాలతో పాటు వివిధ జిల్లాల్లో బైక్ చోరీలకు పాల్పడుతున్న ముగ్గురిని రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక కొత్తపేటలోని రూరల్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ డాక్టర్ కె. స్రవంతిరాయ్ వివరాలు వెల్లడించారు. పట్టణ యడ్ల లింగయ్యకాలనీకి చెందిన బల్లా కోటేశ్వరరావు, బీసీ కాలనికి చెందిన సయ్యద్ కరీముద్దీన్, మరో 17 ఏళ్ల బాలుడు ముగ్గురు స్నేహితులు. ముగ్గురూ తాపీ పని చేస్తుంటారు. మద్యం, సిగరెట్లు, ఇతర దురలవాట్లకు అలవాటు పడి, వచ్చే కూలీ డబ్బులు సరిపోక దొంగతనాలకు అలవాటు పడ్డారు. వీరి ఖర్చుల కోసం రెండేళ్లలో తెనాలి రూరల్ పోలీస్‌స్టేషన్, విజయవాడ కృష్ణలంక పోలీస్‌స్టేషన్, బాపట్ల జిల్లా పరిధిలో 10 బైక్‌లను దొంగలించారు. అపహరించిన వాహనాలను బుర్రిపాలెం రోడ్డులోని విజయలక్ష్మి దాల్ మిల్లు ఎదురు ఉన్న డొంక రోడ్డులో పాడు బడిన రేకుల షెడ్డు వద్ద ముళ్ల చెట్లు, పొదలలో దాచిపెట్టారు. బుర్రిపాలెం రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, సిబ్బందికి అనుమానితుల వివరాలు తెలిశాయి. వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా బైక్‌ల దొంగతనాలు వెలుగు చూడడంతో వాటిని గుర్తించి స్వాధీనపర్చుకున్నారు. కేసును ఛేదించిన ఎస్.వెంకటేశ్వర్లుతో పాటు సిబ్బంది పి.శ్రీనివాసులు, ఎం.రాము, డి.రామకృష్ణ, సీహెచ్. నారాయణలను డీఎస్పీ అభినందించారు. సమావేశంలో రూరల్ సీఐ కె.శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

దాడి కేసులో ఐదుగురు..

తాడేపల్లి రూరల్: ఇద్దరిపై దాడి కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తాడేపల్లి సీఐ శేషగిరిరావు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సీఐ మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజిపై 15వ ఖానా వద్ద క్యాటరింగ్ పనులు చేసే తమిళనాడుకు చెందిన సుకుమార్, మోహన్‌లపై కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ఆటోలో వచ్చి కర్రలతో దాడి చేసి చంపేందుకు ప్రయత్నించారని ఈనెల 8వ తేదీ ఫిర్యాదు అందినట్లు చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసి, ఐదు టీమ్‌లుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు. గుంటూరు ఐటీ కోర్సు సిబ్బంది ఆటో వివరాలను అందించడంతో ఆటో డ్రైవర్ సందిశెట్టి మేఘసాయిని అదుపులోకి తీసుకుని విచారించినట్లు చెప్పారు. విచారణలో దాడి చేసిన నలుగురు నిందితులు రాజస్థాన్‌కు చెందిన వారని, విజయవాడలోని గొల్లపూడిలో మట్టి విగ్రహాలు తయారు చేస్తుంటారని సమారం ఇచ్చాడు. దీంతో బాటి రవీందర్, భరత్, బాటి మోహన్ అలియాస్ అజిత్, బాటి రతన్‌లను అదుపులోకి తీసుకుని విచారించినట్లు చెప్పారు. నేరం ఒప్పుకున్నారని తెలిపారు. 7వ తేదీ రాత్రి 12 గంటల సమయంలో రవీందర్, మంగళగిరి లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానం వద్ద బొమ్మలు అమ్ముకుని గొల్లపూడిలోని ఇంటికి నడుచుకుంటూ వెళుతుండగా ప్రకాశం బ్యారేజి 15వ ఖానా వద్ద సేదతీరదామని ఫుట్‌పాత్ మీద కూర్చుని ఉన్నాడు. అదే సమయంలో ఫిర్యాదు చేసినటు వంటి తమిళనాడుకు చెందిన సుమార్ దుమ్ము ఉన్నటువంటి దుప్పటిని విదిలించగా ఆ దుమ్ము రవీందర్‌పై పడిందని, దీంతో చూసుకునే పని లేదా అని గట్టిగా అరవడంతో సుకుమార్, మోహన్‌లు ఏంటిరా నీవు చెప్పేది అంటూ కూర్చున్న రవీందర్‌ను తోసివేయడంతో ఇద్దరి మధ్య వాగ్వావాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో రవీందర్‌కు స్వల్ప గాయాలయ్యాయని, ఇది మనస్సులో పెట్టుకున్న రవీందర్ విజయవాడకు చెందిన సందిశెట్టి మేఘసాయి ఆటో మాట్లాడుకుని గొల్లపూడిలో ఉన్న తమ్ముడిని, బాబాయిని ఆటో ఎక్కించుకుని మంగళగిరిలో ఉన్న తన స్నేహితులను ఎక్కించుకుని తిరిగి ప్రకాశం బ్యారేజి వద్దకు వచ్చి నిద్రిస్తూ ఉన్న సుమార్, మోహన్‌లపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డారని తెలిపారు. విచారణ అనంతరం వీరిపై సెక్షన్ 307 ఆర్‌డబ్ల్యు 34 కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. కేసు ఛేదించడంలో కీలకపాత్ర వహించిన సీఐ సాంబశివరావు, ఎస్ఐలు వినోద్, రమేష్, నారాయణలతో పాటు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ విడుదల

నెహ్రూనగర్: వివిధ శాఖలలో 2022–23 సంవత్సరానికి సంబంధించి విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రొవిజినల్ మెరిట్ జాబితా విడుదల చేసినట్లు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సువార్త శుక్రవారం తెలిపారు. 49 పోస్టులు సంబంధించి మెరిట్ లిస్ట్ జిల్లా అధికారిక వెబ్ సైట్ గుంటూరు.ఏపీ.జీఓవీ.ఇన్ బృందావన్ గార్డెన్స్‌లోని విభిన్న ప్రతిభావంతుల కార్యాలయంలో అభ్యర్థుల సౌకర్యార్థం నోటీసు బోర్డులో కూడా అందుబాటులో ఉంచడం జరిగిందని చెప్పారు. ప్రొవిజన్ మెరిట్ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 17వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు సంక్షేమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

శ్రీ భావనారాయణ స్వామి వారి దేవస్థానము, పొన్నూరు పట్టణం మరియు గుంటూరు జిల్లా.
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు ప్రకటన
శ్రీ భావన్నారాయణ స్వామి వారి దేవస్థానం నందు వివిధ అభివృద్ధి పనుల కొరకు షార్టు టెండరు ప్రకటన జారీ చేయడమైనది. మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.in లో చూడవచ్చు
సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి
శ్రీ భావన్నారాయణ స్వామి వారి దేవస్థానం. ఫోన్ : 9030258210

పురపాలక సంఘ కార్యాలయము, రేపల్లె
ఆర్.ఓ.సి.నెం.90/2023/ఎ1 తేదీ: 10-03-2023
బహిరంగ వేలము నోటీసు
రేపల్లె పురపాలక సంఘమునకు సంబంధించిన కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, రోడ్డు మార్జిన్ ఆశీలు, పశువుల రుసుములు, విక్టోరియా సత్రము క్రింద గల పొలము 2023-24 సంవత్సరమునకు గుత్తకు తీసుకొని అనుభవించు హక్కులకు ది.20-03-2023న ఉదయం 11.00గంటలకు పురపాలక సంఘము కార్యాలయ ఆవరణములో శ్రీయుత కమీషనరు గారిచే లేక వారి అనుమతి పొందిన వారిచే 2023-24 సంవత్సరమునకు వేలము నోటిఫికేషన్ షరతుల మేరకు బహిరంగ వేలము జరుపబడును. ఇతర వివరములు ఈ కార్యాలయము పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.
సం/– కమీషనరు, రేపల్లె పురపాలక సంఘము

NARASARAOPET MUNICIPALITY, NARASARAOPET
E-PROCUREMENT - TENDER NOTICE
Tender Notice No.415/2022/E1 Dt.10-03-2023

1	Total No of Works	4 No of works (Nit.No.78A/2022-23, 145A/2022-23,146A/2022-23 and 147A/2022-23
2	Total Estimate Value of Works	Rs.34,15,000/-
3	Bid document download starting date	10-03-2023 11:00 PM
4	Bid document download end date	27-03-2023 04:00 PM
5	Last Date & Time for receipt of Bids	27-03-2023 05:00 PM
6	(Nit.No.78A/2022-23 - (GGMP-2022-23 - GVWV & VSWS Funds) 145A/2022-23, 146A/2022-23 and 147A/2022-23 - (Municipal General Funds)	

Note: Any addendum/corrigendum/bid clarifications/ time extension shall be issued on the website only. No separate press notification shall be issued. Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in
Sd/- Commissioner, Narasaraopet Municipality, Narasaraopet.

Union Bank of India
నరసరావుపేట బ్రాంచ్
చిరునామా : బ్యాంక్ స్ట్రీట్, అరండల్‌పేట, నరసరావుపేట - 522 601
టెలిఫోన్ నం: 08647-225195, 222047
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.
ఇంతకుముందరి ఆంధ్రా బ్యాంక్, ఇప్పటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖాపెట్టబడిన/ఛార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు ఇంతకుముందరి ఆంధ్రా బ్యాంక్, ఇప్పటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,నరసరావుపేట బ్రాంచ్ అధీకృత అధికారిచే స్వాధీనంలోకి తీసుకోబడినవని, ఋణగ్రహీత : శ్రీ కోటిరెడ్డి ఓరుగంటి, ప్రొప్రైటర్: శ్రీమతి ఓరుగంటి సుజాత, డి.నం. 4-81, మెయిన్ రోడ్, ఎల్చూరు, సంతమాగులూరు మండలం, ప్రకాశం జిల్లా, తనఖాపెట్టిన వ్యక్తి : శ్రీమతి ఓరుగంటి సుజాత, భర్త ఓరుగంటి కోటిరెడ్డి, డి.నం. 4-81, మెయిన్ రోడ్, ఎల్చూరు, సంతమాగులూరు మండలం, ప్రకాశం జిల్లా నుండి ఇంతకుముందరి ఆంధ్రా బ్యాంక్, ఇప్పటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయి ఉన్న మొత్తం 31.01.2023 నాటికి రూ.6,13,204/- (ఆరు లక్షల పదమూడు వేల రెండు వందల నాలుగు రూపాయలు మాత్రమే) ప్లస్ తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు చార్జీలను రాబట్టుకొనేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 28.03.2023న ఇ-వేలం ద్వారా విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/ కో-ఆబ్లిగెంట్(లు)/ తనఖాదారు(లు)/ గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
ఆస్తి వివరణ
గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్, ప్రకాశం జిల్లా, సంతమాగులూరు మండలం, ఎల్చూరు గ్రామం, డి. నం. 641/A1, ఎ. 0.51 సెంట్లలోని ఎ. 0.11 సెంట్లు, డి. నం. 541/A3, ఎ. 1.88 సెంట్లలోని ఎ. 0.11 సెంట్లు, డి. నం. 542/1, ఎ. 0.14 సెంట్లు, డి. నం. 542/3, ఎ.8.33 సెంట్లలోని ఎ. 0.68 సెంట్లు, మొత్తం విస్తీర్ణం ఎ.1.04 సెంట్లు గల భూమి మరియు భవనం ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: బొగ్గుల రామయోగిరెడ్డి భూమి, పశ్చిమం: రోడ్, ఉత్తరం: 5 లింకుల వెడల్పు పంట కాలువ, దక్షిణం: దుగ్గరాల యోగమ్మ భూమి.
రిజర్వు ధర: రూ. 82,43,000/- బయానా: రూ. 8,24,300/- బిడ్ ఇంక్రిమెంట్: రూ.1,00,000
ఇ-వేలం తేదీ మరియు సమయం: 28.03.2023 మ.3.00 గం. నుండి సా.5.00 గం. వరకు
(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ-ఆక్షన్ వెబ్‌సైట్: www.mstcecommerce.com
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం www.unionbankofindia.com లో ఏర్పాటు చేసిన లింక్‌ను దర్శించండి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహణకు సంబంధించి సదరు ఋణం యొక్క ఋణగ్రహీత/లు మరియు గ్యారంటార్/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6)/ రూల్ 9 (1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించవలెను.
తేదీ: 09-03-2023 ప్రదేశం: నరసరావుపేట
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పురపాలక సంఘ కార్యాలయము, వినుకొండ
ఆర్.ఓ.సి.నెం. 86/2023/ఎ1 తేదీ: 10.03.2023
బహిరంగ వేలము ప్రకటన
వినుకొండ పురపాలక సంఘమునకు సంబంధించి 2023-2024 ఆర్థిక సంవత్సరము నకు గాను ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు ఈ దిగువ తెలిపిన మార్కెట్ వగైరాల ఆశీలు వసూలు చేసుకొను హక్కును శ్రీయుత కలెక్టరు మరియు జిల్లా మెజిస్ట్రేట్, పల్నాడు జిల్లా, నరసరావుపేట వారిచే జారీ చేయబడిన గజెట్ నెం.09, తేది: 07-03-2023 మేరకు ప్రచురించబడిన గజెట్ నోటిఫికేషన్ నందలి నియమ నిబంధనలననుసరించి పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో ది.18.03.2023న శనివారం ఉదయం గం.11.00లకు నిర్వహించబడును. సదరు పాటలు కమీషనరు గారిచే గాని లేక వారి అనుమతి పొందిన అధికారి వారిచే గాని బహిరంగ వేలము జరుపబడును. అవసరమైన యెడల తదుపరి దినముల నందు కూడా బహిరంగ వేలము జరుపబడును.

పాట వివరములు	వేలమునకు ముందు కట్టవలసిన ధరావత్తు	కమీషనరు/మండల జమీల్దారు వారు జారీ చేసిన సాల్వెన్సీ పత్రము
1)పండ్ల మార్కెట్ : మునిసిపల్ సరిహద్దులోని రోడ్డు మార్జిన్లు లోను ఆశీలు వసూలు చేసుకునే హక్కు	రూ.2,00,000/-	రూ.2,00,000/-
2)కూరగాయల మార్కెట్ : కూరగాయల మార్కెట్ నందు ఆశీలు వసూలు చేసుకునే హక్కు	రూ.2,00,000/-	రూ.2,00,000/-
3)వాహనములు నిలుపబడిన స్థాండు మున్సిపల్ పరిహద్దు లలోనాలరీలు ఇతరవాహనము లు సరుకు ఎగుమతి మరియు దిగుమతి కొరకు నిలుపబడిన వానికి ఆశీలు వసూలు చేసుకునే హక్కు	రూ.1,50,000/-	రూ.2,00,000/-
4)కబేళా మార్కెట్ : కబేళాలలో రుసుము వసూలు చేసుకునే హక్కు	రూ.50,000/-	రూ.1,00,000/-

ఇతర వివరములు ఆఫీసు పని చేయు సమయములో తెలుసుకొనవచ్చును.
(సం/-బి.శ్రీనివాసులు), కమీషనరు, వినుకొండ పురపాలక సంఘం

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■10th, ఇంటర్(ఒకేసంIIలో), డిగ్రీ(1-3సంIIలో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర:శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట,Gnt:9008145999

REAL ESTATE
■ గుంటూరు మార్కెట్ సెంటర్ కేవలం 3KM లో ఏటుకూరు పవర్ నట్ స్పేస్ ప్రక్కన ఇల్లు నిర్మించుకోవచ్చును. 100%వాస్తు, మా గ్రీన్ సిటీలో గజం కేవలం రూ.8499/-మాత్రమే:9948157898
■ తెనాలి లాస్య రియల్‌ఎస్టేట్స్ : తెనాలి, జయప్రకాష్ నగర్, ఐతానగర్, గోళికొండ ప్రాంతాలలో ఇళ్లు, ఇళ్ల స్థలములు, అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్లు కొనబడును,అమ్మబడును:9949090558

FLAT FOR SALE
■ వర్షిక నివాస్ : ఇన్నర్ రింగ్ రోడ్డు రైల్వే గేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్ తో 2BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 38.50L కే అమ్మబడును. ఫోన్ : 9848110543, 7093808070

HOUSE FOR SALE
■ యడ్లపాడు మండలం, జగ్గాపురం గ్రామము లోని 283 చ।।గ।।ల స్థలము అందుగల RCC దాబా ఇల్లు ఈ-వేలం ద్వారా అమ్మకమునకు కలదు. ఫోన్: 7396221503

PLOT FOR SALE
■ గుంటూరు జిల్లా, తాడికొండ గ్రామము లోని MRO ఆఫీస్ దగ్గర 3557.4 చ।।గ।।ల స్థలము SBI ఈ-వేలం ద్వారా అమ్మకమునకు కలదు. ఫోన్: 6303081167
■ అద్దంకి-ముండ్లమూరు రెసిడెన్షియల్ జోన్ కాండిల్ ప్లానిటేషన్, 22 సెంట్లు 8.8L వ్యాల్యుయేషన్ రేటు 12సం।। తరువాత రూ.1,05,60,000 /- ఇది ల్యాండ్ రేటు. సంప్ర।। 8341183101
■ ఉగాది ఆఫర్: హోండా యాక్టివా ఫ్రీ. ఎకరం 15 లక్షలు మాత్రమే. 400 శ్రీగంధం మొక్కలతో అధిక ఆదాయం. ఎకరం & 1/2 ఎర్ర చందనం కూడా కలవు. 8801809889

TOLET COMMERCIAL
■ గుంటూరు JKCకాలేజ్ రోడ్ అడవితక్కెళ్ళపాడు నందు ఇండిపెండెంట్ 2BHK హౌస్ అన్ని సౌకర్యలు విశాలమైన స్థలం కలిగిన ఇల్లుకు కాని గోడౌన్‌గా కాని అద్దెకు కలదు:9422672748
■ గుంటూరు, బృందావన్ గార్డెన్స్ మెయిన్‌రోడ్, కోస్టల్ బ్యాంక్ పైన 2వ ఫ్లోర్ 2200 అ।। కమర్షియల్ స్పేస్ అద్దెకు కలదు. ఫోన్ : 98490 94439

SERVICES
GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

MARRIAGE BEURO
■ గీతా & మేటి మ్యారేజ్ బ్యూరో వారి ద్వారా అన్ని కులముల వారికి 1వ, 2వ వివాహ సంబంధములు చూడబడును. ఫోటో బయోడేటాలు వాట్సాప్ చేయండి. 9603981983, 9110363788

WANTED
■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్, ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8059509586
■ గుంటూరు సిటీలోని ప్రముఖ ఆయుర్వేదిక్ హాస్పిటల్‌లో పనిచేయుటకు 16-45సం।।లు పురుషులు/స్త్రీలు కావలెను. జీతం: 12000 వరకు. ఫ్రీ ట్రైనింగ్:9440353099
■ గుంటూరు టౌన్‌లోని ప్రముఖ ల్యాబ్ నందు వర్క్ చేయుటకు ల్యాబ్ టెక్నిషియన్స్, శాంపిల్ కలెక్షన్ బాయ్స్ కావలెను. సంప్ర।।:9052456104
■ మా సంస్థ నందు పనిచేయుటకు రియల్‌ఎస్టేట్ నందు అనుభవం కలిగిన కంప్యూటర్ ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. ఇంటర్/డిగ్రీ టైపింగ్+కంప్యూటర్ అనుభవం గలవారు మాత్రమే:9885453012
■ Wanted Girls aged 18-24 years to work as sales persons in a jewellery showroom. Lalapet, fruit market, Guntur :9700311201

■ కనుమూరి హాస్పిటల్స్, శనక్కాయల ఫ్యాక్టరీ రోడ్, గుంటూరు నందు పని చేయుటకు అనుభవం గల స్టాఫ్ నర్సులు (GNM/B.Sc) ఓ.పి. స్టాఫ్, రిసెప్షనిస్ట్, ఓ.పి. ఫ్లోర్ సూపర్‌వైజర్, వార్డ్ బాయ్స్, డైటీషియన్ కావలెను. ✆ 9962462441
■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో వర్క్ చేయుటకు గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్స్ కావలెను. శాలరీ: 30000+ TA + DA బైక్ కంపల్సరీ. సంప్ర: 9963784919, 9347934770
■ గుంటూరు సిటీలో ఇంట్లోనే ఉండి పనిచేయుటకు ఏ బాదరబందీలు లేని 40 సం।।లు లోపు మహిళా పనిమనిషి కావలెను. జీతం: 7000/- సంప్ర: 98482 48229
■ గుంటూరు ప్రముఖ ఇంటీరియర్స్ కంపెనీలో పని చేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. మూన్ ఆర్ట్ ఇంటీరియర్స్. ఫోన్: 9966347789, 9440670585
■ గుంటూరులోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్ యువతి,యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: 7660823079
■ బిజినెస్ మేనేజర్స్/ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, తెలుగు, ఇంగ్లీష్ బాషలపై నైపుణ్యం, 5 సం।।ల మార్కెటింగ్ రంగంలో అనుభవం గలవారు రెజ్యూములను hoadvtjobs@gmail.comకు పంపగలరు.
■ తెనాలి మునిసిపల్ లిమిట్స్‌కు ఆనుకొని, తెనాలి నుండి జగ్గడిగుంటపాలెం వెళ్ళు డొంక రోడ్డులోని జండా చెట్టు ముందు, గౌడ కాలనీ, చినరావూరు తోట మసీదు దగ్గర, సెంట్రల్ సిలబస్ స్కూల్ (గవర్నమెంట్ ఐ.టి.ఐ) దగ్గర్లో డోర్ నెం.3-235 గల ఈశాన్య దిక్కున 0.3సెంట్లు స్థల విస్తీర్ణంలో 100 % వాస్తుతో మూడు అంతస్తుల భవనము మొత్తముగా గాని లేక అంతస్తుల వారీగా విడివిడిగా గాని అమ్మకం/అద్దెకు కలదు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 7702843183, 9492170756
■ గుంటూరు జియో మార్ట్ నందు అన్ని షిఫ్టులలో వర్క్ చేయుటకు పికర్స్, ప్యాకర్స్, లోడర్స్, అన్లోడర్స్ కావలెను. 35సం।।లోపువారు స్త్రీ/పురుషులు:9704666113, 9110343564
■ నిరుద్యోగులకు శుభవార్త గుంటూరు నగరంలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పని చేయుటకు 10thపాస్, 30 సం।।పై వయస్సు వారు కావలెను. 8490706437
■ జయలక్ష్మి హోండా టు వీలర్ షోరూం గుంటూరు మరియు బాపట్ల నందు పనిచేయుటకు ఫ్లోర్ సూపర్‌వైజర్స్, సర్వీస్ అడ్వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. 9614455555
■ సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్, వార్డ్ బాయ్స్ కావలెను. సంప్ర।। వాసవి కాంప్లెక్స్ పక్కన, సిటీ మార్కెట్, షాప్ నెంబర్ 30, 1వ ఫ్లోర్, సెల్: 9704727202, 9959597529
■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన అకౌంటెంట్ కావలెను. శాలరీ: 10,000/- సంప్ర।। అరండల్‌పేట, 14/1, గుంటూరు. 9550695955
■ ఏటుకూరు బైపాస్ లాల్‌పురం మరియు తక్కెళ్ళపాడువారు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ-12గం।।లు వయస్సు 50సం।।లోపు జీతం: 10వే।। 6302253056
■ గుంటూరు, పరిసర ప్రాంతాలలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థలో మా సంస్థ తరుపున పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సూపర్‌వైజర్ అర్హతలు వయస్సు: 30-45సం।। ఇంటర్/డిగ్రీ, ఎత్తు.05.06పైన రిటైర్డ్‌ఆర్మీ, పారా మిలటరీ వారికి ప్రాధాన్యత, గార్డ్ అర్హతలు:వయస్సు23-45సం।। 10, ఎత్తు. 05.05 పైన, లేబర్ యాక్ట్ ప్రకారం జీతం. ఉదయం 11గం।। నుండి మీ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్ర।। సత్యా ఇన్వెస్టిగేషన్ & సెక్యూరిటీ సర్వీసెస్, బృందావన్‌గార్డెన్స్, ప్యారడైజ్ రెస్టారెంట్ ప్రక్కన గుంటూరు. 7095125556, 0863-2351838
■ Wanted D-Pharmacy, B-Pharmacist, 8H Shift and experience Lady computer operator, ANM, GNM Nursing staff Cont :8498999939, 9848992800

■ ప్రముఖ ఫుడ్ ప్రొడక్ట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ నందు పనిచేయుటకు డ్రైవర్లు, డెలివరీ బాయ్స్, హెల్పర్స్ కావలెను. 8142499939, 8142099909
■ గుంటూరు, కాలేజీలోని చిన్న క్యాంటీన్ నందు సుమారు 50మందిపైగా టీ,టిఫిన్స్ చేయుటకు ఉ।।8గం।। నుండి సా।। 6:00 వరకు చేసే అనుభవం కలిగిన సీనియర్‌మహిళలుకావలెను:8977365999
■ ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్‌మాల్స్, Ltd కంపెనీల్లో 10th,ఇంటర్,డిగ్రీ,B.Tech చదివి ఖాళీగా ఉంటున్న వారికి మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కలవు. టీమ్ ఆఫీస్ వర్క్. సంప్ర: 9963255441
■ Lecturers : Wanted Experienced SLs and JLs for Maths, Physics, Chemistry and Biology at Guntur. Salary :Upto 12000 per Hour ✆ 79012 41729.
■ గుంటూరు బ్రాడీపేట+కాకానిరోడ్‌లో వర్క్ చేయుటకు టీడీ టెలికాలర్స్+కన్సల్టేషన్స్‌కు 60 కావలెను. నో టార్గెట్స్. T.9AM-6PM, P/T,F/T జీ: 8000-13000:9985137349,8142417131
■ ఇంటిదగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15000 నుంచి 20,000 వరకు జీతం.మరిన్ని వివరాలకై 9063132743
■ Swiggy (స్విగ్గీ)లో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ అర్జెంటుగా కావలెను. Earn 25k జాయినింగ్ బోనస్-3000, రిజాయినింగ్ బోనస్- 3000, (బైక్ తప్పనిసరి) గుంటూరు :8885556846
■ పల్నాడు జిల్లాలోని ప్రతి మండలము నుండి మార్కెటింగ్ రంగంలో వర్క్ చేయుటకు ఆసక్తి గల స్త్రీ/ పురుషులు కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత ఇవ్వబడును:8143108727
■ గుంటూరు మానసిక దివ్యాంగుల సంస్థలో పని చేయుటకు హెవీ లైసెన్స్ డ్రైవర్(మగ కేర్ టేకర్, ఇంటిపనిచేయుటకు ఆడమనిషి) కావలెను. భార్య భర్తలకుప్రాధాన్యత:9030445209,8074939492
■ నరసరావుపేట నందు గల ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో అనుభవజ్ఞులైన టెలికాలర్స్, ఆఫీస్‌బాయ్స్, మార్కెటింగ్ లీడర్స్ మరియు డోర్ టూ డోర్ ఎంప్లాయిస్ కావలెను. 99637 84919
■ గుంటూరులోని ప్రముఖ కామర్స్ విద్యాసంస్థ శ్రీమేధాకాలేజీ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన రిసెప్షనిస్ట్స్,కంప్యూటర్ ఆపరేటర్లు, టెలికాలర్స్, JL's & హాస్టల్ వార్డెన్లు కావలెను. 8248748001/02
■ గుంటూరు, పేరేచర్ల సమీపంలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 Hrs 13,000/- ✆ 95020 64738
■ వృద్ధులను,పేషెంట్‌లను వారిఇంటివద్దనే ఉండి వారి అన్ని పనులు చూసుకొనుటకు నర్సులు, RMPలు, కాంపౌండర్లు VJAలో ప్రముఖ హోంకేర్ ఆఫీస్‌కి కావలెను. జీ: 15-20K, వసతి+భో।। ✆ 90100 35559, 82478 73428
■ గుంటూరులో నూతనంగా ప్రారంభిస్తున్న "Gaga Pizza" షాపునందు Part / Full Time, M/F కావలెను. జీతం : 7K ✆ : 90007 27899, 76708 76080

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4 లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100 మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97034 67843
97030 13015
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి బిజినెస్

శనివారం
11-3-2023

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▽	671	59,135
నిఫ్టీ ▽	177	17,413

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)		
నాస్డాక్	11,233	▽ 105
డోజోన్స్	32,093	▽ 161
ఎఫ్టీఎస్ఈ 100	7,748	▽ 132
డాక్స్	15,428	▽ 205
షాంఘై	3,230	▽ 46
నికాయ్	28,144	▽ 479

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ (రూ.లలో)

ముంబై		
బంగారం (24 క్యారట్)	55,669	△ 383
బంగారం (22 క్యారట్)	55,446	△ 381
వెండి (కిలో)	61,791	▽ 2

ఫారెక్స్ రేట్లు (రూ.లలో)

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్బీఐ	81.38	83.05
£	బ్రిటన్ పౌండ్	ఎస్బీఐ	96.38	99.64
€	యూరో	ఎస్బీఐ	85.60	88.64
¥	జపాన్ ఎన్ (100)	ఎస్బీఐ	59.23	61.15
AUS$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్బీఐ	52.93	55.28
S$	సింగపూర్ డాలర్	ఎస్బీఐ	59.68	61.62
SAR	సౌదీ రియాల్	థామస్కుక్	20.88	22.55
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్కుక్	21.44	23.23
¥	చైనా యువాన్	థామస్కుక్	10.69	12.76

హెచ్యూఎల్ ఎండీగా రోహిత్ జావా



న్యూఢిల్లీ: ఎఫ్ఎంసీజీ దిగ్గజం హిందుస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్ (హెచ్యూఎల్) నూతన ఎండీ, సీఈవోగా రోహిత్ జావా నియమితులయ్యారు. దశాబ్ద కాలంపాటు నాయకత్వం వహించి పదవీ విరమణ చెందుతున్న సంజీవ్ మెహతా స్థానాన్ని ఆయన భర్తీ చేయనున్నారు. ప్రస్తుతం లండన్లో యూనిలీవర్ ట్రాన్స్ఫర్మేషన్ చీఫ్గా జావా ఉన్నారు. అయిదేళ్ల కాలానికిగాను ఎండీ, సీఈవోగా 2023 జూన్ 27న బాధ్యతలు స్వీకరిస్తారు. అలాగే ఈ ఏడాది ఏప్రిల్ 1న కంపెనీ శాశ్వత డైరెక్టర్గా హెచ్యూఎల్ బోర్డులో చేరనున్నారు. యూనిలీవర్ సౌత్ ఏషియా ప్రెసిడెంట్గానూ ఆశీనులు కానున్నారు.

సెమీకండక్టర్ల రంగంలో మరింత సహకారం

భారత్, అమెరికా మధ్య ఎంవోయూ

న్యూఢిల్లీ: సెమీకండక్టర్ల రంగంలో సహకారాన్ని మరింత పెంచుకునే దిశగా భారత్, అమెరికా శుక్రవారం ఒక అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నాయి. భారత్–అమెరికా వాణిజ్య చర్చల్లో భాగంగా కుదుర్చుకున్న ఈ ఒప్పందం.. సెమీకండక్టర్ల సరఫరా వ్యవస్థ ఏర్పాటు, ఆవిష్కరణల అంశాల్లో కలిసి పనిచేసేందుకు తోడ్పడనుంది. దాదాపు మూడేళ్ల విరామం తర్వాత ఈ చర్చలు జరిగాయి. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులపరమైన సంబంధాలను మెరుగుపర్చుకునే మార్గాలపై ఈ సమావేశంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, అమెరికా వాణిజ్య మంత్రి జినా రైమొండో చర్చించారు. ఎలక్ట్రానిక్స్ సరఫరా వ్యవస్థలో కీలకంగా ఎదగాలన్న భారత్ ఆకాంక్షలకు ఈ ఎంవోయూ ద్వారా తోడ్పాటు లభించగలదని అమెరికా భావిస్తున్నట్లు రైమొండో తెలిపారు. పటిష్టమైన సరఫరా వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేందుకు, పరస్పర సహకారాన్ని పెంపొందించుకునేందుకు ఇది ఉపయోగపడగలదని గోయల్ వివరించారు.



సంయుక్త విలేకరుల సమావేశంలో భారత్ అమెరికా వాణిజ్య మంత్రులు

పారిశ్రామిక ఉత్పత్తి ఓకే!

- జనవరిలో ఐఐపీ 5.2 శాతం అప్
- విద్యుత్, తయారీలు బాగున్నాయ్



న్యూఢిల్లీ: భారత్ పారిశ్రామిక ఉత్పత్తి 2023 జనవరిలో మంచి పనితీరును కనబరిచింది. ఇందుకు సంబంధించిన సూచీ (ఐఐపీ) 5.2 శాతం పెరిగింది. 2022 డిసెంబర్లో సూచీ పెరుగుదల రేటు 4.7 శాతంగా ఉంది. ఇక 2022 జనవరిలో ఐఐపీ వృద్ధి రేటు కేవలం 2 శాతం. జాతీయ గణాంకాల కార్యాలయం విడుదల చేసిన గణాంకాల ప్రకారం విద్యుత్, తయారీ రంగాలు చక్కటి పనితీరును ప్రదర్శించాయి.

రంగాల వారీగా ఉత్పత్తి గణాంకాలు (శాతాల్లో)

	2023 జనవరి	2022 డిసెంబర్
తయారీ	3.7	2.6
మైనింగ్	8.8	9.8
విద్యుత్	12.7	10.4
క్యాపిటల్ గూడ్స్	11.0	7.6
కన్జూమర్ డ్యూరబుల్స్	- 7.5	- 10.4
కన్జూమర్ నాన్ డ్యూరబుల్స్	6.2	7.2
ఇన్ఫ్రా/నిర్మాణం	8.1	8.2
ప్రైమరీ గూడ్స్	- 9.6	8.3
ఇంటర్మీడియట్ గూడ్స్	-0.1	-0.3

ఏప్రిల్ నుంచి జనవరి వరకూ ఆర్థిక సంవత్సరం 10 నెలల కాలంలో ఐఐపీ వృద్ధి రేటు 5.4 శాతంకాగా, 2021-22 ఇదే కాలంలో ఈ రేటు 13.7 శాతం.

అంబుజాలో అదానీ 4.5 శాతం వాటాల విక్రయం



న్యూఢిల్లీ: అనుబంధ సంస్థల్లో వాటాల విక్రయం ద్వారా గ్రూప్ రుణభారాన్ని తగ్గించుకోవడంపై అదానీ గ్రూప్ చీఫ్ గౌతమ్ అదానీ దృష్టి పెడుతున్నారు. ఇందులో భాగంగా అంబుజా సిమెంట్స్లో 4.5 శాతం వాటాను విక్రయించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీని విలువ సుమారు 450 మిలియన్ డాలర్లుగా (దాదాపు రూ.3,380) ఉంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇందుకు సంబంధించి ఆర్థిక సంస్థలను కూడా సంప్రదించినట్లు పేర్కొన్నాయి. గతేడాది కొనుగోలు చేసిన అంబుజా సిమెంట్లో అదానీకి 63 శాతం వాటాలు ఉన్నాయి. ప్రస్తుతం అదానీ గ్రూప్ రుణ భారం దాదాపు 24 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉంది. ఖాతాల్లో అవకతవకలు జరుగుతున్నాయంటూ అమెరికన్ షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్బర్గ్ రీసెర్చ్ ఆరోపణలతో గ్రూప్ కంపెనీల షేర్లు ఇటీవల భారీగా పతనమైన సంగతి తెలిసిందే. అయితే, మళ్లీ కొన్ని క్రమంగా కోలుకుంటున్నాయి.

ఐపీవోకు టాటా టెక్నాలజీస్



దాదాపు రెండు దశాబ్దాల తర్వాత కార్పొరేట్ దిగ్గజం టాటా గ్రూప్ నుంచి మరో కంపెనీ పబ్లిక్ ఇష్యూ బాట పట్టింది. గ్లోబల్ ఇంజనీరింగ్ సర్వీసెస్ అందించే టాటా టెక్నాలజీస్ ఐపీవో సన్నాహాలు ప్రారంభించింది. సెబీకి తాజాగా ముసాయిదా ప్రాస్పెక్టస్ను దాఖలు చేసింది. ఆటో రంగ దిగ్గజం టాటా మోటార్స్కు ఇది అనుబంధ సంస్థకాగా.. ఇంతక్రితం ఐటీ సేవల నంబర్ వన్ కంపెనీ టీసీఎస్ 2004లో స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయ్యింది. ఐపీవోలో భాగంగా టాటా టెక్నాలజీస్ 9.57 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయానికి ఉంచనుంది.

గ్లోబల్ సర్ఫేసెస్ @ రూ. 133-140

నేచురల్ స్టోన్స్ ప్రాసెసింగ్, ఇంజనీర్డ్ క్వార్ట్జ్ తయారీ కంపెనీ గ్లోబల్ సర్ఫేసెస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ సోమవారం(13న) ప్రారంభం కానుంది. బుధవారం (15న) ముగియనున్న ఇష్యూకి షేరుకి రూ. 133–140 ధరల శ్రేణిని కంపెనీ ప్రకటించింది. తద్వారా రూ. 155 కోట్లు సమీకరించే యోచనలో ఉంది. ఐపీవోలో భాగంగా 85.2 లక్షల షేర్లను తాజాగా జారీ చేయనుంది.

మార్కెట్లకు గ్లోబల్ షాక్



- రెండో రోజూ భారీ అమ్మకాలు
- సెన్సెక్స్ 671 పాయింట్లు డౌన్
- 59,135 వద్ద ముగింపు
- 177 నష్టంతో 17,413కు నిఫ్టీ

ముంబై: యూఎస్కు చెందిన ఎస్వీబీ ఫైనాన్షియల్ గ్రూప్ నిధుల సంక్షోభాన్ని ఎదుర్కోవడంతో ప్రపంచవ్యాప్తంగా సెంటిమెంటుకు దెబ్బ తగిలింది. దీంతో వరుసగా రెండో రోజు దేశీ స్టాక్ మార్కెట్లు పతనమయ్యాయి. సెన్సెక్స్ 671 పాయింట్లు కోల్పోయి 59,135 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 177 పాయింట్లు క్షీణించి 17,413 వద్ద నిలిచింది. రోజంతా అమ్మకాలదే పైచేయి కావడంతో మార్కెట్లు నష్టాల మధ్యే కదిలాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 58,885ను తాకింది. ఒక్క రోజులోనే బీఎస్ఈ మార్కెట్ విలువలో రూ. 1.36 లక్షల కోట్లు ఆవిరైంది. రూ. 2,62,94,724 కోట్లకు చేరింది.

బ్యాంకింగ్కు దెబ్బ

అంచనాలకు మించి వడ్డీ రేట్లు పెరగవచ్చన్న యూఎస్ ఫెడ్ చైర్మన్ పావెల్ వ్యాఖ్యలు, ఎస్వీబీ ఫైనాన్షియల్ గ్రూప్పై ఆందోళనలు ఇన్వెస్టర్లలో భయాలకు కారణమయ్యాయి. దీంతో దేశీయంగా బ్యాంకింగ్ స్టాక్స్లో అమ్మకాలు ఊపందుకున్నాయి. ఎన్ఎస్ఈలో బ్యాంకింగ్, మీడియా, రియల్టీ, మెటల్, ఐటీ 2–1 శాతం నీరసించాయి. ఎఫ్ఎంసీజీ, కన్జూమర్ డ్యురబుల్స్ స్వల్పంగా బలపడ్డాయి. నిఫ్టీ దిగ్గజాలలో అదానీ ఎంటర్ప్రైజెస్, హెచ్డీఎఫ్సీ ద్వయం, అపోలో హాస్పిటల్స్, ఇండస్ఇండ్, ఎస్బీఐ, యాక్సిస్, బజాజ్ ఫిన్, ఎంఅండ్ఎం, ఐసీఐసీఐ, ఎల్అండ్టీఆర్ఐఎల్, కొటక్ బ్యాంక్ 3–1 శాతం మధ్య క్షీణించాయి. టాటా మోటార్స్, ఎన్టీపీసీ, మారుతీ, బ్రిటానియా, పవర్గ్రిడ్, టైటన్ 1–0.4 శాతం మధ్య బలపడ్డాయి.

మూతబడిన సిలికాన్ వ్యాలీ బ్యాంక్

న్యూయార్క్: ఇన్సూర్డ్ డిపాజిట్ల రక్షణకు వీలుగా ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న సిలికాన్ వ్యాలీ బ్యాంక్(ఎస్వీబీ)ని మూసివేసినట్లు కాలిఫోర్నియా ఆర్థిక పరిరక్షణ శాఖ పేర్కొంది. అంతేకాకుండా ఫైనాన్షియల్ నియంత్రణ సంస్థ ఎఫ్డీఐసీ చేతికి అప్పగించినట్లు శుక్రవారం వెల్లడించింది. ప్రధానంగా సిలికాన్ వ్యాలీ, టెక్ స్టార్టప్లకు పెట్టుబడులు అందించే ఎస్వీబీ ఫైనాన్షియల్ గ్రూప్ ఆర్థిక సంక్షోభంలో పడింది. బ్యాంక్ పోర్ట్ఫోలియోలో భారీ నష్టాలు నమోదుకావడంతో నిధుల సమీకరణకు తెరతీసింది. బాండ్ల పోర్ట్ఫోలియోలో నష్టాలు నమోదు చేస్తున్న 21 బిలియన్ డాలర్ల(సుమారు రూ. 1,72,000 కోట్లు) విలువైన బాండ్లను విక్రయించినట్లు ఎస్వీబీ వెల్లడించింది. దీంతో 1.8 బిలియన్ డాలర్ల చిల్లు పడినట్లు తెలియజేసింది. ఫలితంగా బ్యాలన్స్షీట్ పటిష్టత కోసం 2.25 బిలియన్ డాలర్ల విలువైన షేర్లను విక్రయించనున్నట్లు తెలియజేసింది. ఈ నేపథ్యంలో నికర వడ్డీ ఆదాయం భారీగా క్షీణించవచ్చని బ్యాంక్ అంచనా వేసింది. యూఎస్ వెంచర్ క్యాపిటల్(వీసీ) దన్నున్న మొత్తం స్టార్టప్లలో సగానికిపైగా ఎస్వీబీ ఫైనాన్షియల్ సేవలందిస్తోంది. కస్టమర్లలో గతేడాది ఐపీవోకు వెళ్లిన 44 శాతం టెక్, హెల్త్కేర్ కంపెనీలుండటం గమనార్హం! జాబితాలో పింటెరెస్ట్ ఇంక్, షాపిఫై ఇంక్, సైబర్ సెక్యూరిటీ సంస్థ క్రౌడ్స్ట్రైక్ హోల్డింగ్స్ తదితరాలున్నాయి. వెరసి పలు వీసీ సంస్థలు ఎస్వీబీతో పోర్ట్ఫోలియో బిజినెస్లను తగ్గించుకోవడంతోపాటు నగదును వెనక్కి తీసుకునే యోచనలో పడినట్లు తెలుస్తోంది. దీంతో బ్యాంక్పట్ల విశ్వాసం ఉంచవలసిందిగా క్లయింట్లు, వీసీ ఇన్వెస్టర్లను ఎస్వీబీ సీఈవో గ్రెగ్ బెకర్ అభ్యర్థించారు.

బ్యాంక్ షేర్లకు సెగ

ఎస్వీబీ ఆర్థిక సంక్షోభ ఆందోళనలకుతోడు సిల్వర్గేట్ క్యాపిటల్ కార్ప్ మూతపడటంతో ఇన్వెస్టర్లలో భయాలు అధికమయ్యాయి. ఇటీవలే ఫెడ్ చైర్మన్ పావెల్ వడ్డీ రేట్ల పెంపు సంకేతాలివ్వడం దీనికి జత కలిసింది. ఫలితంగా గురువారం కేబీడబ్ల్యూ బ్యాంక్ ఇండెక్స్ 8% కుప్పకూలింది. యూఎస్ దిగ్గజాలు బ్యాంక్ ఆఫ్ అమెరికా, వెల్స్ ఫార్గో, జేపీ మోర్గాన్ షేర్లు 5%స్థాయిలో పతనమయ్యాయి.

కనెక్ట్ స్మార్ట్ సన్గ్లాసెస్



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: కన్జూమర్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ కనెక్ట్ గ్యాడ్జెట్స్ రిథమ్ పేరుతో బ్లూటూత్ కాలింగ్ స్మార్ట్ సన్గ్లాసెస్ను ఆవిష్కరించింది. ఎండ నుంచి రక్షణతోపాటు ఫోన్ కాల్స్ అందుకోవచ్చు. పాటలు వినొచ్చు. స్పెషల్ లాంచ్ ఆఫర్ ధర రూ. 1,999. నాలుగు గంటల ప్లేబ్యాక్ టైమ్ అందిస్తుంది. మార్కెట్లోకి విడుదల చేసిన 3 రోజుల్లోనే 20,000 యూనిట్లు విక్రయించామని కంపెనీ కో-ఫౌండర్ ప్రదీప్ యెర్రగుంట్ల తెలిపారు.

కోడిగుడ్లు (హోల్సేల్-నెక్ / 100కు రూ.లలో)

11-3-2023	
విశాఖ	430-00
చిత్తూరు	458-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	423-00
విజయవాడ	423-00
రిటైల్ ధర (డజను)	66.00
10-3-2023 ఫామ్ ధర...	
హైదరాబాద్	415-00
వరంగల్	417-00
రిటైల్ ధర	4.75

సాక్షి స్పోర్ట్స్

జర్మనీపై భారత్ విజయం



ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్ హాకీ టోర్నీలో భారత్ ఖాతాలో కీలక గెలుపు చేరింది. రూర్కెలాలో శుక్రవారం జరిగిన మ్యాచ్లో భారత్ 3–2 గోల్స్ తేడాతో ప్రపంచ చాంపియన్ జర్మనీపై సంచలన విజయం సాధించింది. భారత్ తరఫున హర్మన్ప్రీత్ సింగ్ (30వ నిమిషం) పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్ సాధించగా... సుఖ్జీత్ సింగ్ రెండు ఫీల్డ్ గోల్స్ (31వ ని., 42వ ని.) నమోదు చేశాడు. జర్మనీ నుంచి రెండూ ఫీల్డ్ గోల్స్ వచ్చాయి. 44వ నిమిషంలో కాఫ్మన్ పాల్ ఫిలిప్, 57వ నిమిషంలో స్ట్రతఆఫ్ మైకేల్ గోల్స్ కొట్టారు. మూడో క్వార్టర్ ముగిసే సరికి భారత్ 3–1తో ఆధిక్యంలో నిలిచినా... చివరి క్వార్టర్లో జర్మనీ గోల్ చేసి ఆధిక్యాన్ని తగ్గించగలిగింది. తమకు లభించిన ఏకైక పెనాల్టీని భారత్ సద్వినియోగం చేసుకోగలిగింది. భారత్ తమ తర్వాతి పోరులో ఆదివారం ఆస్ట్రేలియాతో తలపడుతుంది.

మన బ్యాటర్లపైనే భారం



అశ్విన్

భారత్, ఆస్ట్రేలియా ఆఖరి టెస్టు పరుగుల బాట పట్టింది. గ్రీన్ శతకం సహాయంతో కంగారూలు భారీ స్కోరు నమోదు చేశారు. ఒక ఇన్నింగ్స్లో రెండు శతకాలు రావడం ఈ సిరీస్లో ఇదే మొదటిసారి. ఇక మన జట్టు ఎన్ని పరుగులు సాధిస్తుందనేది ఆసక్తికరం. ఆడిన పది ఓవర్లలో చక్కటి షాట్లతో ఎలాంటి ప్రమాదం లేకుండా రెండో రోజును ముగించిన టీమిండియా... మూడో రోజూ బ్యాటింగ్కు అనుకూలించే పిచ్పై చెలరేగాల్సి ఉంది.

- తొలి ఇన్నింగ్స్లో భారత్ 36/0
- ఆస్ట్రేలియా 480 ఆలౌట్
- కామెరాన్ గ్రీన్ సెంచరీ

అహ్మదాబాద్: ఈ సిరీస్లో స్పిన్ మాయలో, వికెట్ల వేటలో విజయవంతమైన బౌలర్లకు చివరి టెస్టు కఠినమైన సవాల్ విసురుతోంది. బ్యాటర్లకు స్వర్గధామంగా కనిపించిన మోదీ మైదానంలో రెండో రోజూ పరుగుల జోరు కొనసాగింది. అశ్విన్ (6/91) ఆరు వికెట్లతో ఆకట్టుకోగా... అప్పటికే పర్యాటక ఆసీస్ భారీ స్కోరు చేసింది. తొలి ఇన్నింగ్స్లో ఆస్ట్రేలియా 167.2 ఓవర్లలో 480 పరుగుల వద్ద ఆలౌటైంది. ఉస్మాన్ ఖాజా (422 బంతుల్లో 180; 21 ఫోర్లు) డబుల్ సెంచరీ అవకాశం కోల్పోగా, కామెరాన్ గ్రీన్ (170 బంతుల్లో 114; 18 ఫోర్లు) టెస్టు కెరీర్లో తొలి శతకం బాదాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ పది ఓవర్లు ఆడి వికెట్ కోల్పోకుండా 36 పరుగులు చేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ (17 బ్యాటింగ్; 2 ఫోర్లు), శుబ్మన్ గిల్ (18 బ్యాటింగ్; 1 ఫోర్, 1 సిక్స్) క్రీజులో ఉన్నారు.

ద్విశతక భాగస్వామ్యం...

రెండో రోజు తొలి సెషన్లో కూడా ఆస్ట్రేలియా ఆధిపత్యమే కొనసాగింది. 255/4 ఓవర్నైట్ స్కోరుతో ఆట కొనసాగించిన ఉస్మాన్ ఖాజా– గ్రీన్ జోడీ భారత బౌలింగ్పై పైచేయి సాధించింది. దీంతో జట్టు స్కోరు 300 పరుగులు దాటింది. లంచ్ బ్రేక్కు ముందే ఖాజా 150 మార్క్ను దాటగా, గ్రీన్ సెంచరీకి 5 పరుగుల దూరంలో నిలిచాడు. 347/4 స్కోరు వద్ద తొలి సెషన్ ముగియగా, రెండో సెషన్ మొదలైన కాసేపటికే గ్రీన్ టెస్టు కెరీర్లో తొలి సెంచరీని సాధించాడు. ఐదో వికెట్కు ఉస్మాన్ ఖాజా, గ్రీన్ 208 పరు గులు జోడించారు. 1979 తర్వాత భారత్ గడ్డపై ఆస్ట్రేలియా జోడీ నమోదు చేసిన ద్విశతక భాగస్వామ్యం ఇదే! ఆతిథ్య జట్టును అష్టకష్టాలు పెట్టిన ఈ జోడీని ఎట్టకేలకు అశ్విన్ విడగొట్టాడు. గ్రీన్ను అవుట్ చేయడంతో భారీ భాగస్వామ్యానికి తెరపడింది. అదే ఓవర్ ఆఖరి బంతికి క్యారీ (0)ని కూడా పెవిలియన్ చేర్చాడు. స్వల్ప వ్యవధిలో స్టార్క్ (6)ను అశ్విన్ బోల్తా కొట్టించాడు. మరోవైపు ఆస్ట్రేలియా ఈ పర్యటనలో తొలిసారి 400 పరుగుల మైలు రాయిని చేరుకోగా, 409/7 వద్ద టీ విరామానికి వెళ్లారు.

విసిగించిన మర్ఫీ, లయన్

ఆఖరి సెషన్లో డబుల్ సెంచరీ దిశగా సాగుతున్న ఖాజాకు అక్షర్ పటేల్ చెక్ పెట్టాడు. ఇంకేం మిగతా రెండు వికెట్లను కూల్చేయడం సులభమే అనుకున్న భారత్కు టెయిలెండర్లు టాడ్ మర్ఫీ (61 బంతుల్లో 41; 5 ఫోర్లు), లయన్ (96 బంతుల్లో 34; 6 ఫోర్లు) చెమటలు పట్టించారు. ఇద్దరు 19.2 ఓవర్లు ఆడటంతో ఆతిథ్య బౌలర్లు శ్రమించక తప్పలేదు. బ్యాటింగ్కు కలిసొచ్చిన పిచ్పై ఈ స్పెషలిస్టు బౌలర్లు చక్కగా బ్యాటింగ్ చేశారు. వీలుచిక్కిన బంతిని బౌండరీలకు తరలించారు. ఇక ఒక దశలో 500 పరుగులు దాటిస్తారనిపించింది. వీరిద్దరు తొమ్మిదో వికెట్కు 70 పరుగులు జోడించారు. అయితే అశ్విన్ వరుస ఓవర్లలో మర్ఫీ, లయన్ను అవుట్ చేయడంతో ఆసీస్ ఆలౌటైంది.

స్కోరు వివరాలు

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: హెడ్ (సి) జడేజా (బి) అశ్విన్ 32; ఖాజా (ఎల్బీ) (బి) అక్షర్ 180; లబుషేన్ (బి) షమీ 3; స్మిత్ (బి) జడేజా 38; హ్యాండ్స్కాంబ్ (బి) షమీ 17; గ్రీన్ (సి) భరత్ (బి) అశ్విన్ 114; క్యారీ (సి) అక్షర్ (బి) అశ్విన్ 0; స్టార్క్ (సి) అయ్యర్ (బి) అశ్విన్ 6; లయన్ (సి) కోహ్లి (బి) అశ్విన్ 34; మర్ఫీ (ఎల్బీ) (బి) అశ్విన్ 41; కునెమన్ నాటౌట్ 0; ఎక్స్ట్రాలు 15; మొత్తం (167.2 ఓవర్లలో ఆలౌట్) 480. **వికెట్ల పతనం:** 1-61, 2-72, 3-151, 4-170, 5-378, 6-378, 7-387, 8-409, 9-479, 10-480. **బౌలింగ్:** షమీ 31-3-134-2, ఉమేశ్ 25-2-105-0, అశ్విన్ 47.2-15-91-6, జడేజా 35-5-89-1, అక్షర్ 28-8-47-1, అయ్యర్ 1-0-2-0.

భారత్ తొలి ఇన్నింగ్స్: రోహిత్ బ్యాటింగ్ 17; గిల్ బ్యాటింగ్ 18; ఎక్స్ట్రాలు 1; మొత్తం (10 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా) 36. **బౌలింగ్:** స్టార్క్ 3-1-7-0, గ్రీన్ 2-0-11-0, లయన్ 3-0-14-0, కునెమన్ 2-0-3-0.

611 ఖాజా బ్యాటింగ్ చేసిన నిమిషాలు. భారత్లో ఒక ఆసీస్ బ్యాటర్ సుదీర్ఘ ఇన్నింగ్స్ ఇదే. ఆసీస్ తరఫున బంతులపరంగా (422) కూడా ఖాజాదే రికార్డు. గతంలో ముగ్గురు విదేశీ ఆటగాళ్లు (యూనిస్ఖాన్, ఆమ్లా, జయవర్ధనే) మాత్రమే భారత్లో 10 గంటలకు పైగా బ్యాటింగ్ చేయగలిగారు.

32 ఇన్నింగ్స్లో అశ్విన్ 5 వికెట్లు పడగొట్టడం ఇది 32వ సారి. భారత గడ్డపై కుంబ్లే (25 సార్లు) పేరిట ఉన్న రికార్డును అతను (26) అధిగమించాడు. ఆసీస్పై అత్యధిక వికెట్లు (113) తీసిన భారత బౌలర్గా కూడా కుంబ్లే (111) రికార్డును అశ్విన్ సవరించాడు.



గ్రీన్

కమిన్స్ ఇంట్లో విషాదం

సిడ్నీ: ఆస్ట్రేలియా టీమ్ రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తల్లి మారియా కన్నుమూసింది. చాలా ఏళ్లుగా ఆమె క్యాన్సర్తో బాధపడుతోంది. అయితే రెండు వారాల క్రితం మారియా ఆరోగ్య పరిస్థితి మరింత విషమించింది. దాంతో తల్లిని చూసుకునేందుకు కమిన్స్ భారత్తో రెండో టెస్టు ముగిసిన తర్వాత స్వదేశం తిరిగి వెళ్లాడు. ఆమె కోలుకోకపోవడంతో అక్కడే ఉండిపోయాడు. మారియా మృతి పట్ల ఇరు దేశాల క్రికెట్ బోర్డులు సంతాపం ప్రకటించగా...ఆస్ట్రేలియా క్రికెటర్లు సంతాపసూచకంగా శుక్రవారం భుజాలకు నల్ల బ్యాండ్లు ధరించి మైదానంలోకి దిగారు.

బెంగళూరుకు నాలుగో ఓటమి

- 10 వికెట్లతో యూపీ జయభేరి
- చెలరేగిన ఎకిల్స్టోన్, హీలీ
- డబ్ల్యూపీఎల్

ముంబై: మహిళల ప్రీమియర్ లీగ్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు పరాజయాల పరంపర కొనసాగుతోంది. ఇంకా బోణీకొట్టని బెంగళూరు వరుసగా నాలుగో మ్యాచ్లోనూ నిరాశపరిచింది. శుక్రవారం జరిగిన పోరులో అలీసా హీలీ (47 బంతుల్లో 96 నాటౌట్; 18 ఫోర్లు, 1 సిక్స్) బౌండరీల విధ్వంసంతో యూపీ వారియర్స్ 10 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. మొదట బ్యాటింగ్ చేపట్టిన బెంగళూరు 19.3 ఓవర్లలో 138 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ స్మృతి మంధాన (4) నిరాశపర్చగా, సోఫీ డివైన్ (24 బంతుల్లో 36; 5 ఫోర్లు, 1 సిక్స్), ఎలైస్ పెర్రీ (39 బంతుల్లో 52; 6 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా ఆడారు. వీళ్లిద్దరు రెండో వికెట్కు 44 పరుగులు జత చేశారు. అయితే జట్టు స్కోరు 73 పరుగుల వద్ద సోఫీ అవుటయ్యాక పరిస్థితి మారింది. పెర్రీ క్రీజులో ఉన్నప్పటికీ అవతలి వైపు నిలబడే బ్యాటరే కరువయ్యారు. కనిక (8), హీథెర్ నైట్ (2), శ్రేయాంక (15), బర్న్స్ (12) ఇలా అంతా మూకుమ్మడిగా విఫలమయ్యారు. వారియర్స్ బౌలర్లలో సోఫీ ఎకిల్స్టోన్ 4, దీప్తి శర్మ 3 వికెట్లు తీశారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన యూపీ 13 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా 139 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్, కెప్టెన్ అలీసా హీలీ, దేవిక వైద్య (31 బంతుల్లో 36 నాటౌట్; 5 ఫోర్లు) ఇంకా 7 ఓవర్లు మిగిలుండగానే అజేయంగా ముగించారు.



హీలీ



ఎకిల్స్టోన్

డబ్ల్యూపీఎల్లో నేడు

గుజరాత్ జెయింట్స్ X ఢిల్లీ క్యాపిటల్స్

రాత్రి గం. 7:30 నుంచి

స్పోర్ట్స్ 18 చానెల్లో, జియో సినిమా యాప్లో ప్రత్యక్ష ప్రసారం

న్యూజిలాండ్ 162/5

క్రైస్ట్చర్చ్: శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో న్యూజిలాండ్ కష్టాల్లో పడింది. మ్యాచ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి కివీస్ తమ తొలి ఇన్నింగ్స్ 5 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. టామ్ లాథమ్ (67) అర్ధ సెంచరీ సాధించగా... డరైల్ మిచెల్ (40 బ్యాటింగ్), కాన్వే (30) రాణించారు. కుమార, అసిత చెరో 2 వికెట్లు పడగొట్టారు. అంతకు ముందు ఓవర్నైట్ స్కోరు 305/6తో ఆట కొనసాగించిన శ్రీలంక తొలి ఇన్నింగ్స్లో 355 పరుగులకు ఆలౌటైంది. సౌతీ 5, హెన్రీ 4 వికెట్లు తీశారు. ప్రస్తుతం కివీస్ మరో 193 పరుగులు వెనుకబడి ఉంది.

దక్షిణాఫ్రికా 287/7

జొహన్నెస్బర్గ్: వెస్టిండీస్తో జరుగుతున్న రెండో టెస్టులో మూడో రోజు ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా తమ రెండో ఇన్నింగ్స్లో 7 వికెట్లు కోల్పోయి 287 పరుగులు చేసింది. కెప్టెన్ తెంబా బవుమా (275 బంతుల్లో 171 బ్యాటింగ్; 20 ఫోర్లు) భారీ సెంచరీతో చెలరేగగా...ముల్డర్ (42) రాణించాడు. 8 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన సఫారీ టీమ్ను బవుమా ఒంటి చేత్తో ఆదుకున్నాడు. బవుమా, ముల్డర్ ఆరో వికెట్కు 103 పరుగులు జోడించారు. విండీస్ బౌలర్లలో మేయర్స్, అల్జారి జోసెఫ్ చెరో 2 వికెట్లు తీశారు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా ఓవరాల్గా 356 పరుగుల ఆధిక్యంలో ఉంది.